విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

జిల్లాను ప్రగతిపథంలో నిలిపేందుకు కృషి

విశాలాంధ్ర - ఏలూరు : అధికారులు ఉత్సాహపూరిత వాతావరణంలో పనిచేస్తే ఎటువంటి మానసిక వత్తిడికి లోను కారని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో ఆధునీకరించిన ఇండోర్ గేమ్స్ విభాగాన్ని శనివారం రాత్రి కలెక్టర్ పారంభించి అధికారులతో కలిసి ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు జిల్లాను రాష్ట్రంలో ప్రగతిపథంలో నిలిపేందుకు అలుపెరగని కృషి చేస్తున్నారని అభినందించారు. అందరూ కలిసి ఒక టీం వర్క్ స్ఫూర్తి పనిచేయడంతో సాధ్యపడిం దన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలో కూడా జిల్లా ప్రగతికి అందరూ కలిసికట్టుగా కృషిచేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. మానసిక ఒత్తిడి నుండి దూరమయ్యేందుకు యోగ, క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆఫీసర్స్ క్లబ్ ను పునర్నిర్మించిన అధికారులను కలెక్టర్ అభినందించారు.అనంతరం అధికారులకు కలెక్టర్ మెమెంటోలను అందించారు. సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ పి . అరుణ్ బాబు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్, రాజేంద్ర జిల్లా రెవిన్యూ అధికారి ఏ .వి. సత్యనారాయణ మూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ కె. రవికుమార్, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఏలూరు ఆర్డీఓ కె. పెంచెల్ కిశోర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై. రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఆర్.ఎస్.ఎస్. రాజు, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, విద్యా శాఖ జెడి మధుసూధనరావు, జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఎస్. భవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

విశాలాంధ్ర -కైకలూరు : నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్టేషన్ రోడ్డు లో గల ఎమ్మెల్యే కార్యాలయం లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని 4 మండలాల్లో నీటికి కొదవ లేదని పాడి పంటలతో సుభిక్షంగా ఉందన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో అభిమానులు కేక్ కటింగులు, గజమాలలు, పూలమాలలు, పుష్పగుచ్చాలు, దుశ్శాలువలు, పండ్లు, మొక్కలు, డైరీలు, స్వీట్స్ అందించి శుభాకాంక్షలు అందజేశారు.

కన్నులపండువగా గిరిప్రదక్షిణ

విశాలాంధ్ర, ద్వారకాతిరుమల: వేంకటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. ఆలయం దిగువభాగములో ఉన్న తొలిమెట్టు నుండి గిరి ప్రదక్షిణ ప్రారంభం కాగా వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశికి ముందురోజు స్వామి గిరిప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితి. స్వామివారి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయం నుండి తొళక్కం వాహనంపై ఉంచి రథం వద్దకు చేర్చారు. ప్రత్యేక వేదికపై ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తుల గోవిందనా మస్మరణలు, కోలాటభజనలు, నాధస్వరకచేరీలు, చిత్రవిచిత్ర వేషాలు, స్వామివారి ఏనుగు, అశ్వములు, వేదమంత్రాల నడుమ స్వామివారి రథం గిరిప్రదక్షిణకు సాగింది. గుడిప్రాంగణం నుండి గ్రామపురవీదుల గుండా 6 కిలోమీటర్ల మేర స్వామివారి పల్లకి ఊరేగుతూ తూర్పుగాలిగోపురం వద్దకు చేరుకుచేరుకోవడంతో గిరిప్రదక్షిణ ముగిసింది.ఆద్యంతం కన్నులపండువగా సాగింది. ఈవో వేంద్ర త్రినాధరావు, ఏఈవోలు మెట్టపల్లి దుర్గారావు, రావిపాటి లక్ష్మణస్వామి, కె.ఎల్.ఎన్.రాజు, సూపరింటెండెంట్‌లు రమణరాజు, వాసు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' తనిఖీల్లో పారదర్శకత ఏదీ?



కూలీలు(ఫైల్‌ఫొటో)

విశాలాంధ్ర - లింగపాలెం : మండలం లో 2020 నుంచి మార్చి నుంచి 2022 మార్చి వరకు జరిగిన ఉపాధి పనుల సామాజిక తనిఖీలపై స్వరత్రా చర్చ జరుగుతోంది. పారదర్శకత ఉంటుందా.. ఉండదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు అనేక ఫిర్యాదులు అందాయి. సామాజిక తనిఖీలలో సమాధానం వస్తుందని అధికారులు వెల్లడించారు. రెండేళ్ళల్లో మండలంలో దాదాపు రూ. 31 కోట్లతో ఉపాధి పనులు చేశారు.దాదాపు 13 వేల మంది కూలీలు 11 లక్షల పని దినాలను చేసినట్టు రికార్డులలో నమోదయ్యాయి.కూలీల మస్తరులలో వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. పనులకు రాని వారిని వచ్చినట్టుగా నమోదు చేసి లక్షల్లో డబ్బు కాజేశారనే ఫిర్యాదులు అధికారులకు అందాయి. పారదర్శకంగా మస్తర్లను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు. రెండేళ్ళలో వేతనాలకు 50 శాతంకు పైగా ఖర్చు చేసినట్టు లెక్కల్లో చూపుతున్నారు. కొన్ని పనులు తూతూ మంత్రంగా సిబ్బంది కనుసన్నల్లో జరిగాయనే విమర్శలు ఉన్నాయి. మస్తర్ల నమోదులో జరిగిన మోసాల వల్ల లక్షల్లో నిధులు పక్కదారికి వెళ్ళాయని ప్రజల ఆరోపణ. సామాజిక తనిఖీ రాష్ట్ర రీసోర్స్‌పర్సన్ ఆధ్వర్యంలో పది మంది జిల్లా రీసోర్స్‌పర్సన్‌లు చేస్తున్నారు. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అగ్గిపుల్లపై కళారూపం

విశాలాంధ్ర - లింగపాలెం : కరోనా సమయంలో స్వచ్ఛందంగా రోగులకు ఆక్సిజన్ సరఫరా చేయటం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సొంగా సందీప్ సేవలకు గుర్తుగా మైక్రో ఆర్టిస్టు మేతర సురేష్‌బాబు అగ్గిపుల్లపై సందీప్ రూపాన్ని చిత్రీకరించి బహుకరించారు. ధర్మాజీగూడెంలో జరిగిన కార్యక్రమంలో సందీప్‌ను సన్మానించారు. రెల్లి కార్పొరేషన్ నాయకుడు ఈశ్వర్ ప్రదీప్, మైనార్టీ నాయకులు బాషా పాల్గొన్నారు. మిత్రదీప్ ఆధ్వర్యంలో సమాజానికి మరిన్ని సేవలను ఆశిస్తున్నామని అన్నారు.

ఎస్ఈబీ సమర్ధవంతంగా పనిచేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: మద్యం, ఇసుక విషయంలో ఎక్కడా అక్రమాలకు ఆస్కారం ఉండరాదని అక్రమ రవాణా కు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాల్సిందేనని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో(ఎస్ఇబి) జాయింట్ డైరెక్టర్ నక్కా సూర్యచంద్రరావు, ఇతర అధికారులు, సిబ్బంది స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మద్యం, ఇసుక అక్రమాల నిరోధానికి ఏర్పాటు చేసిన ఎస్ఇబి మరింత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఏదైనా సమాచారం రాగానే దానిపై ఖచ్చితంగా దృష్టి పెట్టి పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు, నూజివీడు డిఎస్పిలు పైడేశ్వరరావు, అశోక్ కమార్ గౌడ్, ఇతర పోలీసు అధికారలు, సిబ్బంది, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

అందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు

విశాలాంధ్ర - ఏలూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు.స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 2023 నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ రంగారావు ఆధ్వర్యంలో రామచంద్రరావుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వేద పండితులు యనమంద్ర రవిప్రకాష్ మంత్రోచ్చరణతో కలెక్టర్‌ను ఆశీర్వదించి శ్రీవారి ప్రసాదం, హనుమాన్ జంక్షన్ శ్రీ అభయ ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు. తొలుత జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి, తదితర అధికారులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధసేవా సంస్థల ప్రతినిధులు, అధికారులు ప్రసన్న వెంకటేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి సమిష్టి కృషి ఎంతో అవసరం అన్నారు. ఆర్ డిఓలు కె. పెంచల కిషోర్, డా. ఝాన్సీరాణి, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, డిపిఓ మల్లిఖార్జున్, వ్యవసాయశాఖ జేడి వై. రామకృష్ణ, పశుసంవర్ధశాఖ జేడి జి. నెహ్రూబాబు, డ్వామా పిడి డి. రాంబాబు, డిఎంహెచ్ ఓ నాగేశ్వరరావు, డిఎస్ఓ ఆర్. సత్యనారాయణరాజు, ఏలూరు తహశీల్దారు సోమశేఖర్, ఐసిడిఎస్ ఆర్ జేడి ఉమారాణి, పిడి పద్మావతి, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, డిసిహెచ్ డా. ఎవిఆర్ మోహన్, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరావు, కాలుష్యనియంత్రణా మండలి ఇఇ వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం పి. ఏసుదాసు, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఆర్ డబ్ల్యూఎస్ఇ జి.వి. భాస్కరరావు , మెప్మా పిడి ఇమ్మానియేల్, మున్సిపల్ అధనపు కమీషనర్ బాపిరాజు, డిసిసిబి సిఇఓ శ్రీదేవి, డిసిఓ ప్రవీణ, బిసి కార్పోరేషన్ ఇడి పుష్పలత, జిల్లా బి.సి సంక్షేమాధికారి నాగరాణి, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధన్, తదితర అధికారులు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు అందజేశారు.

పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం పెరిగిన పెన్షన్లను ఎంపీటీసీ సభ్యుడు బండారు నాగరాజు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు రూ.2750 అందజేశారు. సచివాలయ కన్వీనర్ బండారు సురేఖ నాగరాజు, ఎం శ్రీధర్, మూర్తి రాజు, తదితరులు ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థినులతో...

విశాలాంధ్ర - భీమవరం : పురపాలక సంఘం పరిధిలో సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం , వెనుకబడిన తరగతుల బాలిక వసతి గృహంలో ఆదివారం విద్యార్థినిలతో జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేకును కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. పుస్తకాలు, పెన్నులను , స్వీట్స్ ను విద్యార్థినిలకు జిల్లా కలెక్టరు అందజేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. మౌలిక సౌకర్యాలను విద్యార్థులను స్వయంగా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి కె.శోభా రాణి, హెచ్ డబ్ల్యు వో లు సి హెచ్ భానుమణి,కుసుమ ,వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి: సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.మైలవరపు రాధాకృష్ణ, యండపల్లి లక్ష్మణ్, యండపల్లి పద్మావతి, కొయ్య మంగ, పెదవేగి వీరమణి, వైస్సార్సీపీ నాయకులు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, వేము రామారావు, కోడి గంగారావు, బొట్టు సుబ్బారావు, నామన వీర వెంకటరావు, చామకూరి సత్యనారాయణ, ఇంటి నాగేశ్వరరావు, గడ్డం వెంకటేష్, గనసాల మణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటా

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కు పార్టీ నాయకులు,ప్రజలు, అభిమానులు, రాజకీయాలకు అతీతంగా పార్టీ శ్రేణులు, అధికారులు క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయనను స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంధి మాట్లాడుతూ, తాను రాజకీయ రంగంలోకి అడుగు పెట్టిన నాటి నుండి నేటి వరకు కూడా నిత్యం తాను ప్రజల చెంతనే ఉన్నానని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉంటానని, ప్రతి కుటుంబం కూడా అన్ని విధాలుగా సంతోషంగా ఉండాలని, ఈ నూతన సంవత్సరం అన్ని కుటుంబాలలో కూడా వెలుగులు నింపాలని కోరుకుంటున్నానన్నారు.

ప్రజలంతా భోగభాగ్యాలతో ఉండాలి

విశాలాంధ్ర-ఉండి : నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అభిమానులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి కార్యాలయంలో బీసీసీబీ చైర్మన్ వైసిపి ఉండి నియోజకవర్గ కన్వీనర్ పివిఎల్ నరసింహారాజు, క్షత్రియ కార్పోరేషన్ స్టేట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్వే రాజు, జనసేన ఉండి నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు కార్యాలయాల వద్ద నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధికారులు ప్రతినిధులు నడుమ నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రజలు అందరూ ఆయురారోగ్య భోగభాగ్యాలతో ,సుఖ సంతోషాలతో సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

అనుమతి ఇవ్వకుంటే
న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా: సాగిరాజు

విశాలాంధ్ర, ఉండి: రైతుల సమస్యలను పరిష్కారం చేయవలసిన అధికారులు వివక్షత చూపిస్తూ నాన్చుడు ధోరణిలో వ్యవహరించడంతో ఒకే సరిహద్దులో ఉన్న ఇద్దరు రైతులు మధ్య గొడవలకు కారణం అవుతున్నారని ఎఎంసి మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గణపవరం రోడ్డు పులుగుమ్మ సమీపంలో తనకు 18 ఎకరాలు భూమి ఉన్నదని, చుట్టుపక్కల భూములు అన్ని చేపల చెరువులు కావడంతో వరి సాగు చేసేందుకు వీలు లేనందున వాటిని గత 4 సంవత్సరాలుగా బీడుబారటంతో నిరుపయోగంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాన్ని చేపల చెరువులను తవ్వుకునేందుకు గత సంవత్సరం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులుఅనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారని ఆరోపించారు. ఆక్వా జోన్లో ఉన్నప్పటికీ నా పొలానికి ఆనుకుని ఉన్న నా పక్క రైతు చెరువు తవ్వుకుంటూ తనకు చెప్పకుండా నా గట్టుకి ఆనుకొని గట్టు వేసేశారని వాపోయారు. సరిహద్దుల్లో ఉన్న జగనన్న కాలనీ స్థలానికి ఆనుకొని చెరువు తవ్వేస్తున్నారని, దీనిపై పలుమార్లు తహసిల్దారు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తహసీల్దార్ తనకు సంబంధం లేదని గతంలో వారికి చెరువు తవ్వుకునేందుకు అనుమతులు ఇచ్చారంటూ వారు సమాధానం ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపారు.

2.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లాలో పారదర్శకతతో సజావుగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయానికి వచ్చిన పౌర సరఫరా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు 39, 379 మంది రైతుల నుంచి రూ. 566 కోట్ల విలువైన 2,76,898 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తొలుత పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, డిఎస్ఓ ఆర్. సత్యనారాయణరాజు, పలువురు పౌర సరఫరాల సంస్థ సిబ్బంది జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధులకు నూతన వస్త్రాలు

విశాలాంధ్ర, గోపాలపురం: ఏసుక్రీస్తు లోక రక్షకుడని పాపుల పాప పరిహారార్థమై మనుష కుమారుడిగా జన్మించాడని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. చిట్యాల గ్రామంలో కృప క్రీస్తు మినిస్ట్రీస్ ప్రార్థనాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ టి. యేసురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తును విశ్వాసంతో ప్రార్ధనలు చేస్తే ఆయన ప్రేమకు పాత్రులు అవుతామన్నారు. యేసు రాజు మాట్లాడుతూ, నిజమైన దేవుడు యేసు క్రీస్తు అని ప్రజల మొరలను ఆయన ఎప్పుడూ వింటూనే ఉంటాడన్నారు. వృద్ధులకు, వితంతువులకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు బహుకరించారు. క్యాండిల్ కార్యక్రమం ఆకట్టుకుంది. బోనిగే వెంకటరావు, సుధీర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములౌదాం

విశాలాంధ్ర - భీమ వరం: సరికొత్త ఆలోచన లు, ఆశయాలు, లక్ష్యాలతో నూతన జిల్లా అభివృద్ధికి మనమంతా భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ జెవి మురళి అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయం , బంగ్లా ఆఫీసు కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా జిల్లా ఇంచార్జి డిఆర్వో దాసి రాజు , జిల్లా అధికారులు ,సిబ్బందితో కలిసి జిల్లా జాయింటు కలెక్టరు కేక్ కట్ చేశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రజల సహకారంతో , అధికారులు కలసి కట్టుగా పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేద్దామన్నారు.

చెరుకు ట్రాక్టర్ బోల్తా

విశాలాంధ్ర-టీ నరసాపురం : అప్పలరాజు గూడెం గ్రామంలో చెరకు ట్రాక్టర్ తిరగబడి పెను ప్రమాదం తప్పింది. టి నరసాపురం నుండి తాడువాయి షుగర్ ఫ్యాక్టరీ కి వెళ్ళే చెరకు ట్రాక్టర్ అప్పలరాజు గూడెం సాయి బాబా గుడి సమీపంలో శనివారం రాత్రి బోల్తా పడింది. ఎటువంటి ప్రమాదం జరగలేదు.

భగవంతుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆదివారం నూతన వత్సర వేడుకలు నిర్వహించారు. సమాచార పౌర సంబంధాల అధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి దుర్గాప్రసాద్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిపిఆర్ఓ ఆర్.వి.ఎస్. రామచంద్ర రావు మాట్లాడుతూ, భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు . అనంతరం సిబ్బంది డిపిఆర్ఓ , డివిజనల్ పిఆర్ఓ వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడియో విజువల్ సూపర్ వైజర్ సిహెచ్ రాంబాబు , ఏఐఇ ధనంజయరావు, టైపిస్టు డి. శౌరి ప్రసద్, రికార్డు అసిస్టెంట్ బాబురావు, ఫొటోగ్రాఫర్ పి. సాగర్ ,ప్రభాకర్ రావు, వీరభద్రం తదితరులు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి
ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి

విశాలాంధ్ర - ఏలూరు : నూతన సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయుసి ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా వెంకటేశ్వరరావుకు పట్టణ పొగాకు పనివారల సంఘం అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఐక్య పోరాటాల ద్వారా ఒత్తిడి తేవాలని కోరారు. పొగాకు పనివారలకు మెరుగైన వేతనాలు సాధనకు కృషి చేస్తామన్నారు.

ఐజీగా పాలరాజు బాధ్యతల స్వీకారం

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్: ఏలూరు రేంజ్ డీఐజీ జి.పాలరాజు ఐజిగా పదోన్నతి పొందిన నేపథ్యంలో ఆదివారం డీఐజీ కార్యాలయములో ఆయన పదవి బాధ్యతలను స్వీకరించినారు. రేంజ్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు పాలరాజును అభినందించారు.

ప్రజలను చైతన్య పరచటంలో
విశాలాంధ్ర పాత్ర అనిర్వచనీయం

విశాలాంధ్ర, ఏలూరు: ప్రజా సమస్యలను గుర్తించి నిజాలను నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర తెలుగు దినపత్రిక ప్రత్యేక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు.2023 విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై విశ్లేషిస్తూ తనదైన శైలిలో ప్రత్యేక ఒరవడి కలిగి ఉంటుందన్నారు. నేటి సమాజంలో ఎన్నో పత్రికలు వస్తున్నాయని, యాజమాన్యాలు పాలసీ విధానాలకు అనుగుణంగా పత్రికలు పనిచేస్తున్నాయని, విశాలాంధ్ర మాత్రం ప్రభుత్వ లోపాలను సద్విమర్శ చేస్తూ సూచనలను అందిస్తుందన్నారు. 70 వసంతాల వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో బెజవాడ బ్రహ్మయ్య, విలేకరి మట్టా మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆనందంగా గడపాలి

విశాలాంధ్ర - ఏలూరు: నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా గడపాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆకాంక్షించారు.ఆదివారం ఏలూరు నగరంలోని ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, కార్పొరేటర్లు, వ్యాపార, ఉద్యోగ, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున స్థానిక పవర్ పేటలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులకు పుష్పగుచ్చాలను అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ నగర ప్రజలందరూ శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలన్నారు. నగరాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తామన్నారు.

బధిరులకు అండగా ఉంటా

విశాలాంధ్ర -భీమవరం టౌన్: బధిరులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాల సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా బధిరుల (మూడ, చెముడు) అసోసియేషన్ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్షులు వి తాతారావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - ఏలూరు : నూతన సంవత్సరం సందర్భంగా నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబులను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరు నగర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తమ పాలక వర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని మేయర్ షేక్ నూర్జహాన్, కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎంఆర్. పెదబాబు కోరారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కిలారికి ఘన సత్కారం

విశాలాంధ్ర -భీమవరం: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావును ఆదివారం ఏఐటీయూసీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించిన ఘనత మల్లేశ్వరరావు కే దక్కుతుందన్నారు. పి.ఎఫ్, ఇఎస్ఐ, మెడికల్ అలవెన్సులు, వేతన బకాయిలు, కారుణ్య నియామకాలు కొరకు మల్లేశ్వరరావు చేపట్టిన పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. బంగారు శివ, నీలాపు శ్రీను, సత్యనారాయణ, రమణ, ఆశీర్వాదం, దుర్గారావు పాల్గొన్నారు.

అరుణ పోరాటాలకు సిద్ధం కావాలి: చెల్లబోయిన

విశాలాంధ్ర -భీమవరం: సంఘటిత ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకుంటామని ఆ దిశగా కార్మికులు అరుణ పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. ఆదివారం ఇండస్ట్రియల్ ఎస్టేట్ శాఖా కార్మికులు చెల్లబోయిన రంగారావును సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఎఐటియుసి సొంతమని అన్నారు. పి.యాకోబు, పాలా త్రిమూర్తులు, వై.వి.ఆనంద్, ఆకల రాము , నర్సింహారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - ఏలూరు : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దొండపాడు పరివర్తన బధిరుల పాఠశాల విద్యార్థులతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కేక్ కట్ చేశారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరివర్తన బధిరుల పాఠశాల విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, మంచి ఆయురారోగ్యాలు కలిగి చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఐజీ పాలరాజుకు అభినందనలు

విశాలాంధ్ర, ఏలూరు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం డిఐజి క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఏలూరు రేంజి డిఐజి జి. పాలరాజును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి లభించడం పట్ల ఆయనకు అభినందనలు తెలిపారు.

అక్షరాక్షరం అభ్యుదయంగా...

విశాలాంధ్ర-చాట్రాయి: అక్షరాక్షరం అభ్యుదయంగా పని చేస్తున్న విశాలాంధ్ర ప్రతినిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ సమాజగమనంలో మార్గదర్శిగా నిలుస్తుందని జెడ్పిటిసి సభ్యురాలు చెలికాని అనుషా శ్రీరామ్ కొనియాడారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం పోలవరం లోని నివాసంలో జరిగిన వేడుకలలో 2023 విశాలాంధ్ర క్యాలెండర్ను ఆవిష్కరించారు. చెలికాని బాబ్జి , మండల పరిషత్ ఉపాధ్యక్షులు చల్లగుళ్ళ జగన్మోహన్‌రావు, చెలికాని శ్రీరామ్ పాల్గొన్నారు. ఎంపిడిఓ ఎన్ .మురళీమోహన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బూరుగగూడెం దేశిరెడ్డి నివాసంలో ఎంపీపీ లంక నిర్మలకు తహసీల్దార్ విశ్వనాధరావు, ఎంపీడీవో ఎన్ మురళీమోహన్ శుభాకాంక్షలు తెలిపారు.